కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలి

★ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి

నర్సాపూర్, మార్చి 17 : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన నాలుగు విడుతల కరువుభత్యం బకాయిలను ముఖ్య ఎన్నికల అధికారి అనుమతితో వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10న ముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఉద్యోగ సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలను మంత్రి వర్గ సమావేశంలో చర్చకు పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని వెంటనే నాలుగు విడతల కరువు భత్యం బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య ట్రస్ట్‌ను వెంటనే ఏర్పాటు చేసి, అన్నిరకాల వ్యాధులకు ఉచిత వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలను వెంటనే విడుదల చేస్తే విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందుల నుంచి తాత్కాలిక వెసులుబాటు పొందుతారని మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

రామాయంపేట, మార్చి 17 : రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామంలోని దుర్గమ్మ ఆలయం లేకపోవడంతో ఉత్సవ విగ్రహాలు ఆరుబయట ఉన్నాయి. గ్రామానికి శివన్నగారి రవీందర్‌రెడ్డి సొంత ఖర్చుతో దుర్గమ్మ ఆలయాన్ని నిర్మాస్తానని ప్రకటించారు. విషయాన్ని ఆదివారం గ్రామస్తులకు స్థానిక నాయకుడు పెంటపర్తి సుధాకర్‌రెడ్డి వివరించారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన రవీందర్‌రెడ్డికి డి.ధర్మారం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విధులు బహిష్కరించిన పారిశుధ్య కార్మికులు

చిలిపిచెడ్, మార్చి 17 : మండలం పరిధిలోని చండూర్ గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదు. దీంతో పారిశుధ్య కార్మికులు విధులను బహిష్కరించారు. కార్మికులు చేసిన తీర్మాన పత్రం వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తుంది. దీనిపై చండూర్ పంచాయతీ కార్యదర్శి జితేందర్‌ను వివరణ కోరగా కార్మికులకు జీతాలు ఇవ్వలేదని, గ్రామపంచాయతీలో డబ్బులు లేవన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, త్వరలో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇస్తామని పేర్కొన్నారు.

రైతు మృతి

మల్లయ్య(ఫైల్)

నిజాంపేట, మార్చి 17 : వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన నిజాంపేటలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. నిజాంపేటకు చెందిన బక్కొల్ల మల్లయ్య(44) ఆదివారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. శనివారం రాత్రి ఈదురుగాలులు వీయడంతో పొలంలో ఉన్న హైటెన్షన్ కరెంట్ వైరు తెగి, పొలం చుట్టూ ఉన్న ఇనుప తీగపై పడింది. ఇది గమనించని మల్లయ్య తీగకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు.

కీసర పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కీసర, మార్చి 17 : కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహాన్ని కీసర పోలీసులు ఆదివారం గుర్తించారు. కీసర మండలం యాద్గార్‌పల్లిలోని ఔటర్‌రింగ్‌రోడ్డు సర్వీసు రోడ్డు పక్కన గుర్తు తెలియని కుళ్లిపోయిన మృతదేహాన్ని కీసర సీఐ వెంకటయ్య గుర్తించారు. చనిపోయిన వ్యక్తికి సుమారు 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని పేర్కొన్నారు. బట్టతల ఉండి విగ్ ధరించి ఉన్నాడని, అతడి నడుముకు మొలతాడు ఉందని, 90 సెంటీమీటర్ల బ్రౌన్ కలర్ అండర్ వేర్ బిస్సా కంపెనీ ధరించి ఉన్నాడని వివరించారు. వివరాలకు 87126 62107, 8712662107, 871266 2114 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సీఐ వెంకటయ్య సూచించారు.

మెదక్ చర్చిలో ప్రార్థనలు

■ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మోడరేట్ కమిషనర్ పద్మారావు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17 : మెదక్ చర్చి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో దూరప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రావడంతో చర్చి ప్రాంగణం యేసయ్య నామస్మరణలతో హోరెత్తింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు పాల్గొని యేసయ్యకు మొక్కులు తీర్చుకున్నారు. చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య దైవసందేశం చేశారు. యేసుక్రీస్తు సేవకుడిగా తన జీవిత విధానాన్ని కొనసాగించారని, ప్రతి ఒక్కరూ ప్రభువు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ఫాస్టర్లు భక్తులను ఆశీర్వదించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువణ్ డగ్లస్, సంశాన్ సందీప్, జాన్సన్, నోబుల్‌సన్ పాల్గొన్నారు.



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మెదక్ చర్చి ఇన్‌చార్జి బిషప్ పద్మారావు

అభివృద్ధి పనులు ప్రారంభం

మెదక్ చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా చర్చి కాంపౌండ్‌లో నిర్మించనున్న అడ్మినిస్ట్రేషన్ భవనం, బైబిల్‌హౌస్, షాపింగ్ కాంప్లెక్స్, 180 పరుపులతో కూడిన యాత్రికుల వసతిగృహ భవనాలకు మోడరేట్ కమిషనర్, చర్చి ఇన్‌చార్జి బీషప్ పద్మారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మెదక్ డయాసిస్ వైస్‌చైర్మన్ విన్‌స్టన్, మినిస్టియల్ సెక్రెటరీ జయనంద్, ప్రాపర్టీ సెక్రెటరీ సాల్మన్‌రాజ్, కోశాధికారి విమల్ సుకుమార్, చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటినుంచి పదో తరగతి పరీక్షలు

■ ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యాశాఖ
■ జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు
■ పరీక్ష రాయనున్న 10,300 మంది విద్యార్థులు
■ 5 నిమిషాల వరకు అనుమతి

హాల్‌టికెట్ల నంబర్లు వేస్తున్న టీచర్లు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17 : నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖ అన్నిఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 10,300 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందులో 5,079 మంది బాలురు, 5,221 బాలికలు ఉన్నారు. ఇందుకోసం 68 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 68 మంది డిపార్టుమెంట్ అధికారులు, 600 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 3 సిటింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు. విద్యార్థులు సమయానికి గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం ఈసారి పరీక్ష కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చింది. 9:35గంటల వరకు పరీక్షా కేంద్రానికి అనుమతిచ్చింది. పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష ముగిసేవరకు 144 సెక్షన్ విధిస్తున్నారు. bseteleangana.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను అనుమతి ఇస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

పదో తరగతి విద్యార్థులకు హెల్ప్‌లైన్

సదస్సులో మాట్లాడుతున్న సైకలాజికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కరీం

■ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కరీం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17 : పరీక్ష రాసే విద్యార్థుల్లో పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని.. ఈ తరుణంలో అందోళనకు గురుకాకుండా మానసిక దృఢత్వంతో ప్రశాంతంగా పరీక్ష రాసేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ కరీం అన్నారు. జిల్లా కేంద్రంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పరీక్ష సమయంలో పదో తరగతి విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక సమస్యలను దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత సదస్సుతోపాటు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు తమ సమస్యలను తెలియజేసి, పరిష్కారాలను తెలుసుకోవచ్చని సూచించారు. కన్సల్టేషన్ లేదా కౌన్సిలింగ్‌కు 94404488 571 లేదా 040-35717915 నంబర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థుల మనోబలాన్ని పెంచి సానుకూల దృక్పథంతో పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తామన్నారు. కౌన్సిలింగ్ సేవలను విద్యార్థుల, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిలిపిచెడ్ : చిట్కుల్ గ్రామంలో హోర్డింగ్‌ను తొలిగిస్తున్న పంచాయతీ కార్మికులు

రామాయంపేటలో ఇందిరాగాంధీ విగ్రహానికి ముసుగు వేస్తున్న సిబ్బంది

ఎన్నికల కోడ్ అమలు

■ జిల్లావ్యాప్తంగా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలిగింపు
■ విగ్రహాలు కనిపించకుండా ముసుగు

రామాయంపేట/ వెల్దుర్తి/ చిలిపిచెడ్, మార్చి 17 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా ఎన్నికల్ కోడ్ అమలువుతున్నది. ఎన్నికల అధికారుల ఆదేశాలతో పట్టణాలు, గ్రామాలు, తండాల్లో రాజకీయ పార్టీలు, ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్‌లను మన్సిపల్, పంచాయతీ సిబ్బంది తొలిగిస్తున్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేస్తున్నారు. రామాయంపేటలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఆదేశాలతో వార్డు ఆఫీసర్లు సిబ్బందితో ఫ్లెక్సీలను తొలిగిస్తూ.. విగ్రహాలకు ముసుగు వేయిస్తున్నారు.

వెల్దుర్తిలో ఫ్లెక్సీలను తొలిగిస్తున్న పంచాయతీ సిబ్బంది

వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లను పంచాయతీ సిబ్బంది తొలిగించారు.

చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్, సోమక్కపేట, చండూర్, చిట్కుల్, ఫైజాబాద్ గ్రామాల్లో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లును పంచాయతీ కార్యదర్శులు తొగిలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని సూచించారు.

బెల్ట్ షాపుపై దాడి మద్యం పట్టివేత

రాందాస్‌గూడలో పట్టుబడిన మద్యం బాటిళ్లను చూపుతున్న ఎస్సై షేక్ మహబూబ్

చిలిపిచెడ్, మార్చి 17 : చిలిపిచెడ్ మండలంలోని రాందాస్‌గూడ గ్రామంలో బెల్ట్ షాపుపై పోలీసులు ఆదివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో అనుమతి లేకుండా ఇద్దరు వ్యక్తులు కుర్మ శివశంకర్ దగ్గర నిల్వ ఉంచిన మద్యం 5.025 లీటర్లు రూ.5527 విలువైన మద్యం, మరో వ్యక్తి సారా స్వామిగౌడ్ దగ్గర నిల్వ ఉంచిన మద్యం 3.900 లీటర్లు రూ.2275 పట్టుకున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో పోలీసు సిబ్బంది నర్సింహులు, స్వామి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు హెల్ప్‌లైన్

సదస్సులో మాట్లాడుతున్న సైకలాజికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కరీం

■ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కరీం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17 : పరీక్ష రాసే విద్యార్థుల్లో పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని.. ఈ తరుణంలో అందోళనకు గురుకాకుండా మానసిక దృఢత్వంతో ప్రశాంతంగా పరీక్ష రాసేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ కరీం అన్నారు. జిల్లా కేంద్రంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పరీక్ష సమయంలో పదో తరగతి విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక సమస్యలను దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత సదస్సుతోపాటు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు తమ సమస్యలను తెలియజేసి, పరిష్కారాలను తెలుసుకోవచ్చని సూచించారు. కన్సల్టేషన్ లేదా కౌన్సిలింగ్‌కు 94404488 571 లేదా 040-35717915 నంబర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థుల మనోబలాన్ని పెంచి సానుకూల దృక్పథంతో పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తామన్నారు. కౌన్సిలింగ్ సేవలను విద్యార్థుల, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నర్సాపూర్‌లో కరాటే పోటీలు

నర్సాపూర్, మార్చి 17 : నర్సాపూర్ మండలకేంద్రంలోని చిల్డ్రన్స్ పార్క్‌లో ఆదివారం కరాటే పోటీలు నిర్వహించచారు. పోటీల్లో నర్సాపూర్, మెదక్, హైదరాబాద్‌కు చెందిన సుమారు 50మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎగ్జామినర్‌గా కరాటే మాస్టర్లు నగేశ్, అశోక్, నవీన్, దినకర్, ప్రసన్న, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ధమాకా

రెండు ఉద్యోగాలు సాధించిన అధ్యాపకుడు

గురుకుల ఉద్యోగాలను సాధించిన శ్రీనివాస్

సిద్దిపేట టౌన్, మార్చి 17 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న నాయిని శ్రీనివాస్ ఇటీవల వెల్లడించిన గురుకుల ఫలితాల్లో డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ (ఎకనామిక్స్) ఉద్యోగాలు సాధించాడు. ఈ మేరకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, సహచర అధ్యాపకులు శ్రీనివాస్‌ను అభినందించారు.

తెలుగు (టీజీటీ) ఉపాధ్యాయుడిగా చెన్నరాజు

రాయపోల్, మార్చి 17బుు : దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శౌరీసూపూర్ గ్రామానికి చెందిన చెన్నరాజు తెలుగు (టీజీటీ) ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ప్రాథమిక విద్య శౌరీపూర్‌లో పూర్తి చేయగా సిద్దిపేట ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ వరకు చదువుకున్నాడు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ పూర్తి చేశాడు. అనంతరం నాగార్జున సాగర్ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో బీఈ డీ , కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు పూర్తి చేశాడు. ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా ఎంపికకావడంపై గ్రామస్తులు అభినందించారు.

ఉపాధ్యాయుడిగా ఎంపికైన చెన్నారాజు

రామాయంపేటలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న తపాలా కార్యాలయం

త్వరలో పోస్టాఫీస్ ప్రారంభం

■ రామాయంపేటలో నూతన భవన నిర్మాణం పూర్తి ప్రారంభం

రామాయంపేట, మార్చి 17: రామాయంపేట పట్టణ ప్రజల కోరిక త్వరలో తీరనున్నది. నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సబ్‌పోస్టాఫీస్ భవనం మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. దశాబ్దాల కాలంగా అద్దె భవనాల్లోనే నడుస్తున్న పోస్టాఫీస్.. సొంత భవనానికి చేరనున్నది. రామాయంపేట సబ్‌పోస్టాఫీస్ అందుబాటులోకి వస్తే ప్రజలకు తపాలా సేవలు ఇంటింటికీ చేరుతాయి.

అభద్రత తొలిగించడానికే బలగాల కవాతు

నిజాంపేటలో కేంద్ర పోలీసుల బలగాల కవాతు

నిజాంపేట, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో అభద్రత తొలిగించేందుకే గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నిజాంపేట మండలకేంద్రంతోపాటు కల్వకుంట, నందిగామ గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంబడి ఆదివారం కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వడియారంలో 'ఆదర్శ' పాఠశాల కమిటీ

చేగుంట, మార్చి 17 : చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఎన్నుకున్నట్లు పాఠశాల హెచ్ఎం నవాత్‌సురేశ్ తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షురాలిగా కాసులబాద్ సిద్ధమ్మ, కన్వీనర్‌గా నవాత్ సురేశ్ ఎన్నికయ్యారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున 15మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఏ మనీషా, టీచర్లు ప్రియదర్శిని, అమరేశ్వరి, సంతోషిమాత పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కరాటే పోటీల విజేతలు

మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం జిల్లాస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. విజేతలకు కరాటే మాస్టర్లు నగేశ్, దినకర్ తదితరులు సర్టిఫికెట్, బెల్టులు అందజేశారు.

- మెదక్ మున్సిపాలిటీ, మార్చి 16

28 నుంచి 'పేట'లో పెద్దమ్మ జాతర

రామాయంపేట, మార్చి 17 : పట్టణంలో ఈ నెల 28 నుంచి 30 వరకు పెద్దమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 28న అమ్మవారి కల్యాణం, ఒగ్గు కథ, అన్నదానం, బోనాల ఊరేగింపు, 29న అమ్మవారికి సత్య బోనం, 30న పెద్దమ్మ పెద్ది రాజులకు ఒడిబియ్యం, బండ్ల ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరారు.

ప్రముఖులకు ఆహ్వానపత్రిక అందజేత

ఉత్సవాలకు హాజరుకావాలని ప్రముఖులకు పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్ దంపతులు విజయలక్ష్మి,యాదగిరి, పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, వాసవి దంపతులతోపాటు కౌన్సిలర్లు నాగరాజు, యాదగిరి, జయకు ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవుని నర్సింహులు, సర్వయ్య, పోచయ్య, కిషన్, భూమ రమేశ్, మల్లేశం ఉన్నారు.

ముగిసిన క్రీడా సాంస్కృతిక పోటీలు

ములుగులోని అటవీ కళాశాల, పరిశోధన కేంద్రంలో ముగిసిన పోటీలు

ములుగు, మార్చి 17 : కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ అంతర్ కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధనకేంద్రంలో మూడు రోజుల పాటు సాగిన పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దేవరపల్లి కనకరత్నం హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఉద్యాన రంగంలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో దాదాపు 15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వీటితోపాటు 100, 200, 400, 1500 మీటర్ల లాంగ్ జంప్, హైజంప్, డిస్క్, జావలిన్ తదితర 20 రకాల అథ్లెటిక్స్ పోటీలతోపాటు లలితకళలు, సంగీతం, నాట్యం, రంగస్థల నాటికలతోపాటు 18 విభాగాల్లో సాహిత్య పోటీలు సైతం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ విజయ, అసోషియేషన్ డీన్ డాక్టర్ ప్రశాంత్, మల్యాల ఉద్యాన కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ చీనానాయక్, మోజర్ల అసోసియేట్ డీన్ డాక్టర్ సైదయ్య, అటవీ కళాశాల జేడీ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా ములుగులో క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరైన అతిథులు, విద్యార్థులు

ముగింపు వేడుకల్లో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

మల్లన్నకు బోనాలు

మెదక్ మండలం మంబోజిపల్లిలోని కొయ్యగుట్టపై కొలువుదీరిన మల్లన్న స్వామికి ఆదివారం భక్తులు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. - మెదక్ రూరల్, మార్చి 17